NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు సోమవారం 11-11-2024 05



# సావిత్రమ్మకు రజక సంక్షేమం అభివృద్ధి సంస్థ చైర్మన్ ఇచ్చిన, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు

**రజక విద్య సేవ సంక్షేమ సంఘం రెండు రాష్ట్రాల అధ్యక్షుడు దేవ లూటి శంకర్**

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 10.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రకటించిన నామినేటెడ్ పదవుల నియామకాలలో, ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ, రజక అభివృద్ధి సమస్త చైర్మన్ గా కర్నూలు జిల్లా, ఆదోని పట్టణమునకు చెందిన ప్రముఖ న్యాయవాది శ్రీమతి సావిత్రమ్మ కు పదవి ఇవ్వడం, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడుకు, ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, శ్రీమతి. పురందేశ్వరికి, విద్యాశాఖ మంత్రి, నారా లోకేష్‌కు, డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్‌కు రజక విద్య సేవ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ %ఴ% తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి. శంకర్. ప్రత్యేక కృతజ్ఞతలు ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. సావిత్రమ్మకు రజక కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వటం చాలా సంతోష కరమని, కూటమి ప్రభుత్వం ఆమె సేవలను గుర్తించి, బిజెపి పార్టీలో తన కంటూ , మంచి స్థానం సంపాదించు కున్నారని, ప్రజాసేవలో తనకంటూ ప్రత్యేక చేరగని ముద్ర వేసుకున్నారని, దేవలూటి.శంకర్. తెలిపారు. భవిష్యత్తులోనూ సావిత్రమ్మ మంచి పదవులు అధిరోహించాలని కోరుకున్నట్లు దేవ లూటీ.శంకర్ తెలిపారు. తో రటి. శ్రీనివాసరావు,పి. శివ శంకర్, కల్లూరి.వెంకటేశ్వర్లు, బొప్పరాజు రమణయ్య,శ్రీధర్,కనిగిరి. బాల వెంకటరమణ, శ్రీనివాసులు, రంగనాయకులు, సుబ్రహ్మణ్యం, రాజా శ్రీకాంత్, పొట్టదుర్తి. బుజ్జయ్య, కేతిగుంట్ల. సుబ్బరాయుడు,రాచకొండ. కోటేశ్వరరావు,పద్మజ, కోరంకి ప్రసన్న కుమార్, కృష్ణమూర్తి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# పెద్ద దోర్నాలలో మహిళ అఘోరి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 10.

ప్రకాశం జిల్లా,పెద్దదోర్నాల మండలం,మహానంది నుండి శ్రీశైలం వెళుతూ మార్గమధ్యం, పెద్దదోర్నాల్లోని గణపతి చెక్ పోస్ట్ వద్ద రాత్రి వేళలో వాహనాలకు అనుమతి లేకపోవడంతో శనివారం రాత్రి అంతా అటవీ శాఖ ఫారెస్ట్ చెక్ పోస్ట్ ఆగి, రాత్రి కారులోనే నిద్రపోయారు. ఉదయం 6 గంటలకు శ్రీశైలం బయలుదేరి వెళ్లిన మహిళ అఘోర. మహిళ అఘోర విలేకరులతో మాట్లాడుతూ సనాతన ధర్మం కాపాడుట కోసం, తన ప్రాణాన్ని అర్పిస్తానన్నారు. సనాతన ధర్మములో భాగంగా, స్త్రీలను, ఆడబిడ్డలను,గోవులను, కాపాడుట కొరకు, భారతదేశంలో ఉన్న శివాలయాలన్నీ దర్శించుకుంటున్నానన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను, అరికట్టేందుకు నా వంతు కృషి చేస్తున్నానన్నారు. శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శించుకుని, విజయవాడ కనకదుర్గమ్మ ను దర్శించుకుని, కోటప్పకొండ శివయ్యను దర్శించుకుని, ఢిల్లీ వెళ్లి వారం రోజుల తర్వాత, ప్రయాగలో జరిగే కుంభమేళకు వెళ్తాను అన్నారు.

# అయ్యప్ప స్వాములకు, సేఫ్టీ డైవర్స్ ఇండియన్ అధ్యక్షుడు షేక్షావలి అల్పాహారం ఏర్పాటు





పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 10.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో సేఫ్టీ డైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి ఆధ్వర్యంలో అయ్యప్ప మాల ధరించిన అయ్యప్ప స్వాములకు కుల మతాలకు అతీతంగా అల్పాహారం ఆదివారం ఏర్పాటు చేశారు. సేఫ్టీ డైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్షావలి మాట్లాడుతూ అయ్యప్ప మాల ధరించిన, అయ్యప్ప స్వాములకు, భక్తులకు, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన అయ్యప్ప భక్తులకు అయ్యప్ప స్వామి దేవాలయంలో అల్పాహారం అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ డైవర్స్ ఇండియన్ అధ్యక్షులు షేక్షావలి, యూనియన్ సభ్యులు దాసు, సర్దార్, వేణుగోపాల స్వామి ( అయ్యప్ప మాలాధారణ ), కృష్ణారెడ్డిస్వామి,( అయ్యప్ప మాలాధారణ ). వెంకటేశ్వర్లు, ప్రతాప్, నారాయణ, బొచ్చు. మల్లారెడ్డి, అంజి బాబు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం నేతలకు పట్టని ప్రజా సమస్యలు : పులుగుజ్జు సురేష్

**ప్రేక్షక పాత్ర పోషిస్తున్న ప్రతిపక్షాలు..?**

**ప్రజలకు గడప దాటలంటే భయం..భయం..!**

**రోజురోజుకు పెరుగుతున్న కుక్కలు కోతులు,పందులు,దోమలు బెడద..?**

**పాలకుల చుట్టూ ప్రదక్షిణాలతో అధికారుల పనితీరు..?**

**అభివృద్ధికి ఆటంకాలుగా అధికార,ప్రతిపక్ష నేతలు..?**

**పన్నుల భారం ప్రజలకు..భోగభాగ్యాలు పాలకులకా..?**

**కనిపించని ప్రభుత్వ సమాచార శాఖ పనితీరు..?**

బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

వైసిపి,టిడిపి,జనసేన బిజెపికి తొత్తులుగా మారాయని,స్వార్థ ప్రయోజనాల కోసం బిజెపి బలపడటానికి ఆయా పార్టీల అధినేతలు తోడ్పడుతున్నారని ప్రముఖ సామాజిక,రాజకీయ విశ్లేషకులు ,పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా వ్యవస్థాపకులు " పులుగుజ్జు సురేష్" విమర్శించారు.ప్రజా సమస్యలు పట్టని సభలు, ప్రభుత్వ అధికారులు,అధికార,ప్రతిపక్షం ఎందుకని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల మధ్య వైశ్యామ్యాలను పెంచి పోషిస్తుందంటూ, ఈ చర్యలు దేశ అభివృద్ధికి ఆటంకాలుగా మారుతున్నాయంటూ " పులుగుజ్జు సురేష్" మండిపడ్డారు.ఆదివారం నాడు నీలగిరి వార్త ప్రతినిధితో చరవాణిలో తెలిపిన వివరాల మేరకు.. ప్రకాశం జిల్లాలో నిత్యం ప్రజలు నీటి సమస్యలతో, నిరుద్యోగంతో,పేదరికంతో పోరాడుతూనే ఉన్నప్పటికీ మరొకవైపు జిల్లా వ్యాప్తంగా కుక్కలు,కోతులు,పందులు,దోమలు బెడదలతో జిల్లా వాసులు ఇంటి నుండి బయటకు రావాలంటేనే భయం.. భయంగా అడుగులేస్తున్న తీరుకు అటు అధికార పార్టీ బాధ్యత రహిత యంత్రాంగం,ఇటు ప్రతిపక్ష పార్టీల వైఫల్యాలే ప్రజలకు నిదర్శనాలు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి సమాజమే దేవాలయంగా, ప్రజలే దేవుళ్ళు అనే విశ్లేషణ సమాచారాన్ని మరిచిపోయి నిత్యం అధికార పార్టీ నేతలతో ప్రదక్షిణలు చేస్తూ పరిపాలన యంత్రాంగాన్నికీ తూట్లు పొడుస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. భారతదేశంలో ప్రభుత్వ ఉద్యోగులకు, రాజకీయ పాలకులకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ అంతా సామాన్య ప్రజలు కొనుగోలు చేసే ప్రతి వస్తువు పై నిత్యం చెల్లించే పన్నులతోన్నే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలనలు ఆధారపడి ఉంటాయన్న విషయాన్ని నేటి పాలకులు, ప్రభుత్వ అధికారులు మరవడం సిగ్గుచేటుగా ఆయన అభివర్ణించారు. ప్రకాశం జిల్లాలో ప్రభుత్వ పరిపాలన యంత్రాంగం గాడి తప్పిందని ఆయన పేర్కొన్నారు.కేవలం సోషల్ మీడియాలలో జరిగేటువంటి చిట్ చాట్‌లపై స్పందిస్తున్న అధికార,ప్రతిపక్షాలకు జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం,శాంతిభద్రతలు,లా అండ్ ఆర్డర్ ,రక్షకభట్టుల నిఘానేత్రాలుకు ప్రజా సమస్యల పై ఎందుకు అలసత్వం చూపిస్తున్నారంటూ ఆయన ప్రశ్నించారు.



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలనలో అధిక శాతం నియంత పాలన కొనసాగుతున్న తీరుపై ప్రజలు ఆలోచించడం మొదలు పెట్టారంటూ, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు,ప్రతిపక్ష పార్టీలు ప్రజా సమస్యల పై దృష్టిసరించాలంటూ, లేకపోతే రానున్న రోజుల్లో ఇటు రాజకీయ పాలకులకు, భారత రాజ్యాంగంలోని చట్టాలను దుర్వినియోగంకు పాల్పడిన అధికారులకు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు అంటూ ఆయన హితవు పలికారు.

# కూటమి పాలనలో ఉచిత ఇసుక హామీకే పరిమితం

**భవన నిర్మాణ కార్మికుల ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం**

**ఉచిత ఇసుక విధానంపై పై జయనాగేశ్వర్ రెడ్డి స్పందించాలనీ గొంతుకు ఉరితాళ్లుతో నిరసన**

**భవన నిర్మాణ కార్మిక సంఘం(ఏఐటీయూసీ)**

ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (10 నవంబర్)

ఎమ్మిగనూరు పట్టణం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఉచిత ఇసుక హామీ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అమలు కావడం లేదని,తక్షణమే ఉచిత ఇసుక విధానంపై శాసనసభ్యులు జయ నాగేశ్వర్ రెడ్డి స్పందించాలని కోరుతూ ఆదివారం రోజున భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నందు భవన నిర్మాణ కార్మికులకు ఆత్మహత్యలే శరణ్యం అంటూ గొంతుకు ఉరితాడు బిగించుకుని నిరసన తెలపడం జరిగిందని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యూ వీరేష్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానం లేక ఎమ్మిగనూరు నియోజవర్గంలో ప్రజలు ఇల్లు



నిర్మాణాలను చేపట్టకపోవడంతో చేతికి పని లేక చాలామంది భవన నిర్మాణ కార్మికులు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి సమావేశాలలో ప్రజలే స్వయంగా వెళ్ళి తమ వాహనాలతో ఇసుకను తీసుకువచ్చని పదే పదే చెప్పిన, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మాత్రము ఉచిత ఇసుక పాలసీ లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం అధికార పార్టీ నాయకులకు కనుసైగలలో అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని, పైగా ఇసుక రవాణా లో పోలీస్ యంత్రాంగం కూడా అధికార పార్టీ నాయకులకు సహకరించడం బాధాకరమని ఆయన తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో ట్రాక్టర్ ఇసుక 4000 ఉంటే, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ట్రాక్టర్ ఇసుక 4500 వేస్తున్నారని వారు తెలిపారు. కాబట్టి భవన నిర్మాణ



కార్మికులు ఆదుకోవాలంటే తక్షణమే ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఎమ్మిగనూర్ నియోజవర్గంలో నాగలదిన్నె సమీపంలో ఉన్న తుంగభద్ర నదిలో ప్రజలే స్వయంగా వెళ్లి ఇసుక తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని శాసన సభ్యులు జయ నాగేశ్వర్ రెడ్డికి భవన కార్మిక సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు.లేనిపక్షంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమయుల్లా, భవన కార్మిక సంఘం నాయకులు నాగరాజు , నరసింహులు, సుంకన్న, రామాంజనేయులు, నరసప్ప, రవి, వీరేష్, జగన్నాథ్, హనుమంతు,శ్రీనివాసులు, వెంకటేష్, రంగస్వామి, మునుస్వామి, తదితరులు పాల్గొన్నారు

# నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎన్టిపిసి నుంచి సిఎస్ఆర్ నిధులు

**రూ.12.17 కోట్లు మంజూరు చేయండి.**

ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతి నిది :

నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్‌కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాల ప్రయోగశాలల్లో పరికరాలు సమకూర్చుకునేందుకు ఎన్ టి పి సి నుంచి సి ఎస్ ఆర్ నిధులు (కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు) రూ.12,17,39,355 మంజూరు చేయాలని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డిల్లీలోని స్కోప్ కంప్లెక్స్ కార్యాలయంలో ఆయనను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు.నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వస్తున్న కథనాలపై స్పందిస్తూ తాను సెప్టెంబరు 13న సందర్శించిన సమయంలో విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి సందర్భంగా పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, వాటిలో ముఖ్యంగా కాలం చెల్లిన అకడమిక్ లేబొరేటరీలు పనిచేయక పోవడంతో అవస్థలు పడుతున్నామని విద్యార్థులు తన వద్ద ప్రస్తావించారని ఎంపీ ఆయన దృష్టికి తీసుకెళ్లారు.వాస్తవానికి విశ్వవిద్యాలయం ఏర్పాటు సమయంలో అందించిన ప్రయోగశాలలు అప్‌గ్రేడ్ కాలేదని, ప్రస్తుతం 90% పరికరాలు సరిగా పనిచేయక పోవడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన బోధన అందడం లేదని తన పరిశీలనలో గుర్తించినట్లు ఎంపీ మహేష్ కుమార్ ఆయనకు వివరించారు.ప్రయోగశాల పరికరాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన కొనుగోలు చేసి అప్‌గ్రేడ్ చేయాల్సి ఉన్నందున ల్యాబొరేటరీ పరికరాలను సమకూర్చుకునేందుకు అవసరమైన నిధుల మంజూరుకు యూనివర్సిటీ అధికారులు విభాగాల వారీగా అంచనాలు రూపొందించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. భౌతిక శాస్త్రం విభాగానికి రూ.9,62,580, కెమికల్ ఇంజనీరింగ్ రూ. 75,35,664, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ రూ.4,98,00,000, ట్రిపుల్‌ఈకి రూ.46,50,000,ఎంఎంఈకిరూ.1,33,89,400,ఈసీఈకి రూ.2,32,03,699, సివిల్ కి రూ.6,47,758, మెకానికల్ ఇంజనీరింగ్ రూ.11,17,39,355, కెమిస్ట్రీకి 8,09,980, డార్మిటరీ మరియు కిచెన్ పునరుద్ధరణకు రూ. కోటి, అన్ని విభాగాలకు కలిపి రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ , నూజివీడు ట్రిపుల్ ఐటీ ప్రయోగశాలల్లో పరి కరాలను సమకూర్చడానికి రూ.12,17,39,355 మంజూరు చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆరోగ్య, సంరక్షణ, నైపుణ్యాభి వృద్ధి, మౌలిక సదుపాయాలు, సౌకర్యాలను మెరుగుపరచడం ఎన్.టి.పి.సి లక్ష్యం కాబట్టి సహకారం అందించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు.నూజివీడు ట్రిపుల్ ఐటి విద్యార్థులు తరఫున తాను చేసిన విజ్ఞప్తికి నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గురు దీప్ సింగ్ సానుకూలంగా స్పందించారని ఎంపీపుట్టామహేష్‌కుమార్ తెలిపారు.

# సదర్ కార్యక్రమం విజయవంతం చేయాలి



జహీరాబాద్ నీలగిరి వార్త 10:

న్యాల్కల్ మండలం లోని అన్ని గ్రామాలలో గొల్ల కుర్మ కుల బంధావులకు, వివిధ పార్టీ నాయకులకు యువజన సంఘం నాయకులు కలిసి నేడు జరగనున్న సదర్ కార్యక్రమంకు రావాలని పత్రీ ఇవ్వడం జరిగింది. నేడు సాయంత్రం 6:00లకు అందరు న్యాల్కల్ కు అధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలనీ నిర్వాహకులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఓంకార్ యాదవ్, జంట్గొండ మారుతీ యాదవ్, మల్లేష్ గంగ్వర్, పాండు యాదవ్, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.



# ధ్యానం ద్వారా నైతిక విలువలను పెంపొందుతాయి

జహీరాబాద్ నీలగిరి వార్త 10:

ధాన్యం ద్వారా నైతిక విలువలు పెంపొందుతాయి అని రిటైర్డ్ ఏ ఈ అంజయ్య తెలిపారు. ఆదివారం జహీరాబాద్ పట్టణ కేంద్రంలోని ఆర్ ఎల్ ఆర్ పాఠశాల ఆవరణలో పిల్లల పండుగ కార్యక్రమంలో పాల్గొని ఆయన విద్యార్థులకు ధ్యాన శిక్షణ ద్వారా విద్యార్థులకు లభించే లాభాలపై అవగాహన కల్పించారు. ధ్యానం ద్వారా నైతిక విలువలు పెరుగుతాయని, ఏకగ్రత జ్ఞాపకశక్తి పెరుగుతుంది అన్నారు. పరీక్షలు అంటే భయం తొలగిపోతుందని తమ పట్ల తల్లిదండ్రుల పట్ల సమాజం పట్ల సానుకూల ధోరణి పెరుగుతుందన్నారు. ఈ సాధన విధానం శాస్త్రీయమైనదని అందరికీ ఆమోదయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి,



రామ్ చందర్ బండారి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వచన పత్రం అందజేత

**శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో ఆశీర్వచన పత్రం**

**నూతన వధూవరులను ఆశీర్వదించిన పద్మశాలి సంఘం నాయకులు**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన బోడ నిరంజన్ కుమార్తె వివాహం ఆదివారం జరిగింది ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం నుండి నూతన వధూవరులకు శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో ఆశీర్వచన పత్రాన్ని కళ్యాణమండపంలో నూతన వధూవరులకు అందజేశారు ఈ సందర్భంగా నూతన వధూవరులను స్థానిక శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ గౌరవ అధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు,ప్రధాన కార్యదర్శి మసన మణిదీప్ కోశాధికారి చేరుపెల్లి యల్లయ్య పద్మశాలి సంఘం అధ్యక్షులు శిరాందాసు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి రఘురాములు కోశాధికారి పులిజాల శ్రీనివాసులు, కుల పెద్దల రావిరాల వీరయ్య, ముసిని అంజన్, వనం శీను వైభవ్, పగిడిమర్రి విశ్వం, వనం సుజాత, చేరిపల్లి జయలక్ష్మి, పులిజాల లక్ష్మి ,పున్న వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కత్తి శ్రీను మాదిగ జన్మదిన వేడుకలు





మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 10

మునగాల: మండలపరిధిలోని విజయరాఘవపురం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మండల ప్రధానకార్యదర్శి కత్తి శ్రీనుమాదిగ, జన్మదిన వేడుకలుఘనంగా నిర్వహించారు, జన్మదిన వేడుకలో కత్తి శ్రీను చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసి అందరికీ మిఠాయిలు స్వీట్లుపంపిణీ చేశారు, ఈసందర్భంగా కత్తి శ్రీను మాట్లాడుతూ, నా పుట్టినరోజుసందర్భంగా నాకు చరవాని ద్వారా వాట్సప్ మెసేజ్ ల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో, కొండేటి ఉప్పలయ్య, నెమ్మాది వెంకటేష్, సోమపంగు హరికృష్ణ, శివకృష్ణ, పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కార్తీకమాసం దీపోత్సవం

**భారీగా హాజరవుతున్న భక్తులు**

**దేవాలయంలో దైదిప్యమానంగా కార్తీక దీపోత్సవం**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఉప్పు వాగు వద్ద గల శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా ఆదివారం కార్తీకదీపం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కోశాధికారి చేరిపల్లి యల్లయ్య జయలక్ష్మి ,గౌరవ అధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం స్వామివారికి అర్చనలు అభిషేకాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు .అనంతరం సాయంత్రం 6 గంటలకు దేవాలయ ప్రాంగణం వద్ద ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీ స్పందన వస్తుందని మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటూ విజయవంతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజు మాసమంతా ఆకాశ దీపతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వనం చంద్రమౌళి, దేవాలయ గౌరవ అధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు,మాకం చంద్రమౌళి, ముసిని అంజన్,పగిడిమర్రి సాయి చంద్ర ,పున్న వెంకటేష్ నేత, ఆలయ అర్చకులు రవి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నీటిపారుదల శాఖ అధికారి రవీందర్‌ను పరామర్శించిన అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుల పరామర్శ



భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్:

హనుమకొండ జిల్లా భీమదేవర పల్లిపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన మంచిర్యాల జిల్లా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారిగా విధులు నిర్వహిస్తున్న కండె రవీందర్ తల్లి ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకున్న అంబేద్కర్ సంఘ నాయకులుఆదివారం రోజునకండె లచ్చవ్వ కుటుంబాన్ని అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్యాల ప్రకాష్, కండె సుధాకర్, హుస్నాబాద్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జి మాట్ల వెంకటస్వామి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులం ఓదార్చి,వారికి మనో ధైర్యాన్నిచ్చి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ లచ్చవ్వ మృతి బాధాకరమని, ఆమె అకాల మరణంతీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.దళిత సామాజిక వర్గం,కడు పేదరిక కుటుంబానికి చెందిన లచ్చవ్వ ఎంతో కష్టపడి తన కుమారులను, కుమార్తెలను ఉన్నత చదువులు చదివించిందని తెలిపారు.వారి పెద్ద కుమారుడు కండె రవీందర్ మంచిర్యాల ప్రభుత్వ జిల్లా స్థాయి ఉన్నతాధికారిగా,కుమార్తె అర్చన ప్రొఫెసర్‌గా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారన్నారు.కుమారులు కుమార్తెల అభ్యున్నతి కోసం అహర్నిశలు కష్టపడిన లచవ్వ మరణం కుటుంబానికి తీరని లోటు అన్నారు.కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ కండె రమేష్,మాజీ వార్డు సభ్యులు గిన్నారపు కుమారస్వామి, దళిత సంఘం నాయకులు గజ్జల వెంకటస్వామి,కండె స్వామి, మృతురాలు కుటుంబ సభ్యులు కండె రవీందర్,కండె సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో కొనసాగుతున్న సామాజిక ఆర్థిక సర్వే

**ఇంటింటికి కొనసాగుతున్న సర్వే**

**అనుకున్న లక్ష్యాలను చేరుకుంటాం**

**అన్ని వార్డులలో సంపూర్ణంగా సర్వే**

**వార్డులలో పర్యటించి సూచనలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్**





దేవరకొండ నీలగిరి వార్త

సామాజిక ఆర్థిక సర్వే ఎస్ ఇ ఎస్ పురోగతిని ఎప్పటికప్పుడు మెరుగుపరచుకొని సమగ్రంగా పూర్తి వివరాలను సేకరించాలని దేవరకొండ మున్సిపల్ పట్టణంలోని వై. సుదర్శన్ తెలిపారు ఆదివారం దేవరకొండ పట్టణంలోని 20 వార్డులలో ఆయన సర్వే చేస్తున్న సిబ్బందిని వివరాలు అడిగి సూపర్వైజర్లతో సమీక్షలు నిర్వహించారు. సమయపాలన పాటిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఆయన సర్వే సిబ్బందికి సూచించారు. అన్ని వార్డులలో పకడిబందిగా సర్వే కొనసాగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్,మున్సిపల్ మేనేజర్ రాకేష్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ డివిజన్‌లో కొనసాగుతున్న సర్వే

**దేవరకొండ డివిజన్ పరిధిలో సామాజిక ఆర్థిక సర్వే**

**ఆర్డీవో రమణారెడ్డి**





దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి సామాజిక ఆర్థిక సర్వే లో భాగంగా ప్రతి ఇంటి కుటుంబాల వివరాలను సేకరించడం జరుగుతుందని దేవరకొండ (డివిజనల్ అధికారి) ఆర్డిఓ రమణారెడ్డి తెలిపారు.

దేవరకొండ డివిజన్‌లోని అన్ని మండలాల్లో సామాజిక ఆర్థిక సర్వే ఎస్ ఈ ఎస్ పురోగతిని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి ఆదివారం దేవరకొండ నియోజకవర్గం డివిజన్ పరిధిలోని కొండమల్లేపల్లి నేరేడుగోమ్ము, చింతపల్లి, చందంపేట ,డిండి, దేవరకొండ ,పీఏ పల్లి ,గుర్రం పూడు,మండలాలలో సామాజిక ఆర్థిక సర్వే ( ఎస్ ఈ ఎస్) సర్వేను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలాలలో గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి వివరాలను అడిగి తెలుసుకుని నమోదు చేయాలని తెలిపారు. ప్రతి ఇంటిలో కుటుంబ యజమాని సభ్యుల వివరాలు స్పష్టంగా తెలియపరుస్తూ నమోదు చేసుకోవాలనే కోరారు. ప్రజలు సైతం అధికారులకు సహకరించాలని ఆయన తెలిపారు. ఈ సందర్శనలో, సర్వే పనితీరును పరిశీలిస్తూ, అధికారులు సిబ్బందితో పాటు ఇతర సర్వే సహాయకులతో సమావేశమై సర్వే పురోగతికి సంబంధించిన వివిధ అంశాలను చర్చించారు. సర్వే ప్రాముఖ్యతను అందరికీ వివరించి, గడువులోపు సర్వే పూర్తి కావడం అత్యవసరమని అధికారులను ఆదేశించారు. అలాగే, సర్వే చేయువారు (ఎన్యూమరేటర్లు) ఫారమ్‌లు తప్పుల లేకుండా సరిగ్గా పూరించాలనే సూచనలు ఇచ్చారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

**సర్వేను పరిశీలిస్తున్న మునగాల మండల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు**





మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 10

మునగాల:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేకు ప్రజలందరూ సహకరించాలని మునగాల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు కోరారు.మూడు రోజులపాటు ఎన్యూమరేటర్లు తొలుత కుటుంబాలను గుర్తించి ఇంటింటికి వెళ్లి ఎన్ని కుటుంబాలు ఉన్నాయో గుర్తించి స్టిక్కర్లు అతికించారు.సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఆదివారం మండల పరిధిలో బరాకాత్ గూడెం, నరసింహపురం,ముకుందాపురం, కృష్ణానగర్,నారాయణగూడెం, గ్రామంలో సర్వేను పరిశీలించారు, ఈసందర్భంగా తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు సర్వే ప్రక్రియను పరిశీలించి మాట్లాడారు మండల వ్యాప్తంగా 11 సూపర్వైజర్లు, 110 ఎన్యుమిటర్లతో సర్వే జరుగుతుందని మొత్తం మండలాల్లో సుమారు 15472 కుటుంబాలకు గాను కుటుంబాల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాలను నమోదు చేస్తారన్నారు. ప్రధాన ప్రశ్నలు 56, ఉపప్రశ్నలు 19 కలిపి మొత్తం 75 ప్రశ్నలతో కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేస్తారన్నారు.కుటుంబ సభ్యుల పేర్లతో పాటు అందరి మొబైల్ నంబరు సేకరిస్తారు.కులంతో పాటు ఆ కులాన్ని ఇతర పేర్లతో పిలిస్తే వాటిని కూడా రాసుకుంటారాన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వస్తారని,అయితే వివరాల సేకరణలో భాగంగా కొన్ని పత్రాలు ఉంచుకుంటే వేగంగా సమాచారం సేకరణ పూర్తవుతుందని తహశీల్దార్ సూచించారు.ముఖ్యంగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, సెల్ ఫోన్ నెంబర్ల వంటివి అందుబాటులోకి ఉంచుకోవాలన్నారు. ఈ సర్వేకు సంబంధించి రాష్ట్ర ప్రణాళిక శాఖ ముఖ్యమైన అప్డేట్ ఇచ్చిందనీ,ఒక కుటుంబం ప్రస్తుతం ఎక్కడ నివసిస్తుంటే అక్కడే తమ వివరాలను నమోదు చేయించుకోవచ్చని తెలిపింది.ఇందుకోసం సొంత గ్రామానికే వెళ్లాల్సిన పని లేదని,ఆధార్ పై ఉండే చిరునామా ఆధారం గానే వివరాల సేకరణ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాపరాజు రామా రావు, సూపర్వైజర్లు వసంత, శైలజ, ఎన్యుమనేటర్లు సత్య నారాయణ, నాగరాజు, శ్వేత, రజిత, పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణన హర్షించదగ్గ విషయం

**చీకూరి లీలావతి బిసి విద్యార్థి నాయకురాలు**

నీలగిరి వార్త, హుజూర్ నగర్



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేపట్టడం హర్షించదగ్గ విషయమని బిసి విద్యార్థి నాయకురాలు చీకూరి లీలావతి అన్నారు.

ఈ సందర్భంగా చీకూరి లీలావతి మాట్లాడుతూ బిసిలకు న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని,బిసి లలో 100కు పైగా ఉప కులాలు ఉన్నాయని,బిసి లకు ఓ బి సి లు, ఎస్సీలు,ఎస్టీలుకు సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కూడా తక్షణమే బిసిల కుల గణన చేయాలని, బిసిలు అంతా గళం ఇప్పాల్సిన సమయం వచ్చిందని, బిసి లకి చట్ట సభలలో న్యాయం జరుగుతుందని పత్రికా ప్రకటన ద్వారా బిసి విద్యార్థి నాయకురాలు విన్నపం ఒక పోరాట వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి అన్నారు.

## లకుమారపు మల్లయ్యకు ఘన సన్మానం

**లకుమారపు మల్లయ్యను సన్మానించిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ**



దేవరకొండ నీలగిరి వార్త

ఉత్తమ జాతీయ సేవా రత్న అవార్డును పొందిన లకుమారపు మల్లయ్యను శ్రీ అభిఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ పురోహితులు కమిటీ సభ్యులు భక్తులు కలిసి ఆదివారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పురోహితులు భక్తులు మాట్లాడుతూ మల్లయ్య గొప్ప ఆధ్యాత్మిక వ్యక్తి అని భవిష్యత్తులో మరెన్నో అవార్డులను పొందాలని కోరుకుంటున్నామని తెలిపారు దేవాలయ అభివృద్ధిలో ఎంతో సహకారం అందించే మల్లయ్య మంచి ఉన్నత స్థితికి చేరుకోవాలని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాలతో జాగ్రత్తగా ఉండాలి: ఎస్ఐ

నాంపల్లి నీలగిరి వార్త నవంబర్ 10:



ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగాయని సైబర్ నేరగాళ్ళ బారిన పడకుండా ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు అన్నారు కుటుంబ సర్వే అంటూ సైబరు నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని కుటుంబ సర్వే చేస్తున్నమంటూ ప్రాడు లింకులు పంపిస్తూ ఉంటారని వాటిని ఎట్టి పరిస్థితులోను ఓపెన్ చేయకూడదని ఒకవేళ ఓపెన్ చేస్తే ఖాతాలలో ఉన్న డబ్బులు పోతాయన్నారు అదే విధంగా కుటుంబ సర్వే ఓటీపీ వస్తుంది నెంబరు చెప్పండి అంటూ ఫోన్ చేసి అడుగుతారని కాబట్టి అపరిచిత వ్యక్తులు ఫోన్ కాల్స్ మెసేజ్ లు ఈమెయిల్స్ ను నమ్మి వ్యక్తిగత వివరాలు వెల్లడించవద్దని బ్యాంకు ఖాతా వివరాలు ఏటీఎం పిన్ నెంబరు ఇతరులకు షేర్ చేయకూడదన్నారు ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంస్థల పేరు చెప్పి సమాచారం తీసుకోవాలని ప్రయత్నిస్తే 100 డయల్ కు సమాచారం ఇవ్వాలని అన్నారు.

## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

నాంపల్లి నీలగిరి వార్త నవంబర్ 10:



ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని ఆ పార్టీ నాయకులు దామేర గ్రామమాజీ సర్పంచ్ పోలగోని శ్రీను అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధ్యమని అన్నారు గత ప్రభుత్వం రైతులకు ఎలాంటి మేలు చేయలేదని కేవలం మాటలకే పరిమితం అయ్యిందని ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తూ ప్రజాధరణ పొందుతూ పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు రాబోయే రోజులల్లో కాంగ్రెస్ పార్టీ సారథ్యంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి ముందుకు సాగుతుందని నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన మాట నెరవేరుస్తారని ఆయన అన్నారు.

## సమగ్ర సర్వేని పక్కాగా చేపట్టాలి:ఆర్డిఓ శ్రీదేవి

గట్టుప్పల, నీలగిరి వార్తా ప్రతినిధి, నవంబర్ 10:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పక్కాగా చేపట్టాలని చండూరు ఆర్డీవో శ్రీదేవి సూచించారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఆదివారం గట్టుపల్ మండలం తెరటుపల్లి గ్రామంలో 6వ, వార్డులో సమగ్ర కుటుంబ సర్వేను తనిఖీ చేశారు.ఎన్యుమరేటర్లు సర్వే ఎలా చేస్తున్నారో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఎన్యుమరేటర్లకు పలు సూచనలు ఇచ్చారు. సమగ్ర సర్వేకు సంబంధించి ఎవరు ఓటీపీలు గాని, లింకులు కానీ అడగరని, అందువల్ల ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, ఎవరికి ఓటిపి లేదా లింకులు చెప్పాల్సిన అవసరం లేదని ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ కె.రాములు, జూనియర్ అసిస్టెంట్ వి. నరసింహ, పంచాయతీ సెక్రటరీ శివ తదితరులు ఉన్నారు.

# కురుమ యువ చైతన్య సమితి సభను జయప్రదం చేయండి

**రాష్ట్ర ఉపాధ్యక్షులు కుండే వెంకటేష్**



గట్టుప్పల, నీలగిరి వార్తా ప్రతినిధి, నవంబర్ 10:
ఈనెల 12న, మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసిన దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణతో పాటు కురుమ యువ చైతన్య సమితి 5వ, వార్షికోత్సవ మహాసభను కురుమ కులస్తులంతా పాల్గొని జయప్రదం చేయాలని (కేవైసీసీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కుండే వెంకటేష్ పిలుపునిచ్చారు. ఆదివారం గట్టుపల్ మండలం తెరటుపల్లిలో "హలో కురుము చలో మునుగోడు" సంబంధిత పోస్టర్ ను ఆ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తో పాటు పలువురు నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. నల్గొండ జిల్లా అధ్యక్షులు రావుల ఐలయ్య, ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, మునుగోడు ఇంచార్జ్ మందుల సత్యం, మాజీ ఎంపీటీసీ గొరిగెసత్తయ్య, చెరుకుపల్లి వెంకటయ్య, కాలిన మల్లేష్, నర్రి లింగం, దెందే బిక్షం, బండ నరేందర్,గొరిగేశంకర్, అచ్చిన పవన్ కళ్యాణ్, అచ్చిన రాములు, అచ్చిన మల్లేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు గ్రామ ప్రజలందరూ సహకరించాలి

**అర్కతల మాజీ సర్పంచ్ వడ్డె రాములు**





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను నవాబుపేట్ మండల గ్రామ ప్రజలందరూ సహకరించాలని మాజీ సర్పంచ్ వడ్డే రాములు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాల రూపకల్పనకు ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని మాజీ సర్పంచ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా మన అర్క తల గ్రామంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు ఈ సర్వే ద్వారా రాష్ట్ర ప్రజల సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ లబ్ధి అన్ని కులాలకు సమన్యాయం చేరుకుంటుందని పేర్కొన్నారు.దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఈ సర్వే ప్రారంభించడం జరిగింది ఈ సర్వే ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ స్థితిగతులను తెలుసుకొని వారికి ఏమి కావాలో అనేది కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు భవిష్యత్తులో ప్రజలకు అన్ని అందుబాటులోకి వచ్చే ప్రాణాలు కలు సిద్ధం చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు అందువల్ల సర్వేలో ఎనిమినేటర్లు అడిగే 75 ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వాలని గ్రామ ప్రజలను కోరారు. సర్వే కోసం మీ ఇంటికి వచ్చే సమయానికి మీ కుటుంబంలో ఉన్న వారి అందరి ఆధార్ కార్డులు రేషన్ కార్డు స్థిరచర ఆస్తుల వివరాలు బ్యాంకులోని తదితర సమాచారాన్ని అందుబాటులో ఉంచుకొని ఓపికగా సమాధానం ఇస్తూ వారికి సహకరించాలని కోరారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తోటి మిత్రులతో పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా జరుపుకున్నారు**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శ్రీ సరస్వతి విద్యాలయ డిగ్రీ కాలేజ్ 2007-2010 సంవత్సరం బ్యాచ్ కి చెందిన విద్యార్థులు ఆదివారం నాడు పూడూరు మండలం గొంగుపల్లి గ్రామంలోని డెక్కన్ ట్రైల్స్ రిసార్ట్ లో పూర్వ విద్యార్థుల సమ్మేలాని ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకున్నారు.ఆనాడు చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం గర్వకారణం ఉందన్నారు విద్యార్థులు. 14 సంవత్సరం తర్వాత తమను తాము గుర్తుంచుకొని సత్కరించుకోవడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. సరస్వతి డిగ్రీ కళాశాలలో చదువుకున్న జ్ఞాపకాలను ఆనాటి మధుర స్మృతులను మరొకసారి నెంబర్ వేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తుచేసుకొని ఆనంద ఉత్సవంగా గడిపారు. పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరుకొని ఒకరినొకరు సన్మానించుకుంటూ ఆనందంగా గడిపారు. రిసార్ట్ ఆవరణంలో సందడి నెలకొల్పారు. ఇకనుంచి ప్రతి ఒక్కరం అందరం టచ్ లో ఉండాలంటూ ఒకరి ఫోన్ నెంబర్లు ఒకరు మార్చుకోవడంతోపాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్ ఫోన్ లో బంధించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాములు గౌడ్, కుమార్, రమేష్, ప్రియాంక, మాధవి, రఘు, శ్రీనివాస్, వెంకట్,జ్యోతి, సునీత, స్వరూప, సరస్వతి, భిందు, మధుకర్, రాంసింగ్, శంకర్, మోహన్, రాములు, రాజకుమార్, నవీన్, , శుభాషిని, సుజాత, మధు, ఈశ్వర్, రాజు, శ్రీరాం రెడ్డి,శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# తమకు కేటాయించిన ఎన్యూమరేటర్ బ్లాక్‌లలో సర్వే కొనసాగిస్తున్నారు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేలో భాగంగా ఆదివారం శేర్లింగంపల్లి జోన్లో వివిధ ప్రాంతాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కుటుంబాల వారీగా వివరాల సేకరణకు సుపర్వైసర్లు ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఎన్యూమరేటర్ బ్లాక్ లలో సర్వే కొనసాగిస్తున్నారు.
జోన్ పరిధిలోని నల్లగండ్ల, డోన్స్ కాలనీ, చందానగర్, శాంతి నగర్ ప్రాంతాలలో మానిటరింగ్ ఆఫీసర్ మయాంక్ మిట్టల్ ఐఎఎహస్ , సర్కిల్ డిప్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి ముకుంద రెడ్డి , ఇతర ఆఫీస్ సిబ్బంది పర్యటించారు అలాగే మానిటరింగ్ ఆఫీసర్ మయాంక్ మిట్టల్ ఐఏఎస్ , సూపర్వైజర్స్ ఎన్యూమరేటర్ బ్లాక్ లను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.
మానిటరింగ్ ఆఫీసర్ మయాంక్ మిట్టల్ ఐఏఎస్ మాట్లాడుతూ ఈ కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి ఎన్యుమరెటర్ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కులము వివరములు జాగ్రత్తగా మార్గదర్శక పుస్తకంలో సూచించిన ప్రకారం పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని ఆదేశించడం జరిగింది.
జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి రోజు సంబధిత నాలుగు వార్డుల ఇంచార్జిలు, సుపర్వైసర్లు పది శాతం ఎన్యూమరేటర్ల నమోదును క్షేత్ర స్థాయిలో తనిఖీ లు నిర్వహించి ఎన్యుమరేటర్లకు తగు మార్గదర్శకత్వం చేయాలని ఆదేశించడం జరిగింది. ప్రజా ప్రతినిధులు, కాలనీ సంఘాలు మొదలైన్ వారు సర్వే సిబ్బందికి సహకరించి సమాచారం ఇవ్వాలని జోనల్ కమీషనర్ ఈ సందర్భంగా కోరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు, ముకుంద రెడ్డి , మోహన్ రెడ్డి , ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉష మరి ఇతర అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# సామాజిక ఆర్థిక సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి



**చందానగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త
చందానగర్ డివిజన్ వేముకుంటలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి కుటుంబ వివరాలను శేరిలింగంపల్లి అబ్జర్వర్ ఐ ఏ ఎస్ మియంక్ మిట్టల్ గారు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి డిసి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్యునరేటర్ కుటుంబ సర్వే వివరాలను సెకరించారు. ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు సమగ్ర కుటుంబ సర్వే ఎంతగానో దోహదం చేస్తుందన్నారు..ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు..ఈ సర్వే వలన నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు..ప్రజలందరూ సామాజిక కుటుంబ సర్వేకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి ఎయంసి కృష్ణ అధికారులు పాల్గొన్నారు..

# అనంతపద్మనాభ స్వామిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాది మూర్తి నాగేష్ భీమపక





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
తెలంగాణ రాష్ట్రములోని వైష్ణవ క్షే త్రాలలో ప్రసిద్ధి క్షే త్రమైన అనంతగిరి అనంత పద్మ నాభ స్వామిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తినగేష్ భీమపక దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా జిల్లాలో అనంతగిరి హరిత రిసార్ట్ కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి గారికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా జడ్జి డాక్టర్. సున్నం శ్రీనివాస్ రెడ్డి గార్లు పూల మొక్క అందజేసి గౌరవ స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ శాఖ వారిచే గౌరవ వందనం స్వీకరించారు. అదేవిదంగా మంగళ వాయిద్యాలు,వేద మంత్రాల మధ్య దేవస్థానం ఇ ఓ, ఆలయ అర్చకుల చేత పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ప్రదర్శన నిర్వహించి అనంత పద్మ నాభ స్వామికి తులసి దళ సేవలు, అర్చనలు నిర్వహించారు. వేదపండితులచే వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామి వారి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆగనూర్ శ్రీనివాస్, ఆలయ ఇ ఓ నరేందర్, ప్రధాన అర్చకులు శేష గిరి, పద్మ నాభం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ మంజూరైన నిధులు విడుదల

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 6 మంది లబ్ధిదారులకు (సి ఎంఆర్ఎఫ్ ) ద్వారా మంజూరైన 3,18,000/- మూడు లక్షల పద్దెనిమిది వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పి ఏ సి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా.. సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పి ఏ సి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు ఎన్నో వందలాది కుటుంబాలను సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని ,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పి ఏ సి చైర్మన్ గాంధీ అన్నారు.
ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి ,దామోదర్ రెడ్డి,మంత్రిప్రగడ సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు ఇసుక పర్మిషన్లు ఇవ్వాలి

**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు**




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
నూతన రెన్యువల్ లేబర్ కార్డులను ఇవ్వాలి
ఏఐటీయూసీ కార్మిక భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు వేములవాడ సిరిసిల్లలో ప్రతిరోజు ఇసుక పర్మిషన్లు ఇవ్వాలని గత కొంతకాలంగా ఇసుక సరిగా రాక పనులు లేక భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. చెంతనే మానేరు నది వుండి ఇసుక స్థానిక గృహ నిర్మాణంకు రాకపోవడం ఏంటని అన్నారు.అంతే కాకుండా నూతన లేబర్ కార్డులు లేబర్ కార్డుల రెన్యూవల్ చేస్తున్నారు కానీ డెత్ మ్యారేజీ డెలివరీకి సంబంధించి పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయడం లేదు అని తక్షణమే వీటి పైన లేబర్ డిపార్ట్ మెంట్ చొరవ తీసుకోవాలని అన్నారు వెంటనే అధికారులు ఇసుక పర్మిషన్లు లేబర్కార్డులపెండింగ్ఫైల్స్క్లియర్చెయ్యాలని అన్నారు.

# శేరిలింగంపల్లి జోన్‌లో బెస్ట్ పార్క్‌గా గుల్మోహర్ పార్క్ ఎంపిక



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

, శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి వేస్ట్ జోన్ లో గుల్ మోహర్ పార్క్ బెస్ట్ పార్క్గా ఎన్నికయింది. గచ్చిబౌలి లోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలోని సెంటెనరి కన్వెన్షన్ సెంటర్లో 11వ నేషన్డ్ కాన్ఫరెన్స్, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, గుల్మోహర్ ఫార్క్ కాలనీని బెస్ట్ పార్క్గా మరియు బెస్ట్ మేనేజ్మెంట్ జోన్గా మార్చాయనీ కాలనీ అధ్యక్షులు షేక్ ఖాసీం తెలిపారు.ఈ పార్కుకి అవార్డు రావటానికి సహకరించిన మునిసిపల్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పార్క్ సుభద్ర, జీ హెచ్. ఎం. సి. యూబిడి అధికారులు శ్రీనివాస్ రావు, డైరెక్టర్, అనిల్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ యూబిడి శేరిలింగంపల్లి జోన్ మేనేజర్ మొహమ్మద్ యూసుఫ్ లకు ప్రత్యేక కృత్జతలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ ఖాసిం గుల్మోహర్ పార్క్ అధ్యక్షుడు మట్లాడుతూ ఎన్నో సంవత్సరాల కృషీ ఫలితంగా ఈ అవార్డు రావడం చాలా సంతోషమని, ఈ అవార్డు ను బాధ్యతగా గౌరవించి మరింత అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ, ఆనంద్ కుమార్, ఉపాధ్యక్షులు ప్రభాకర్ చారి, సబ్యులు మొహమ్మద్ షకీల్,సత్యనారాయణ పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
యువత చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈరోజు సిడ్ స్పోర్ట్స్ క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో వికారాబాద్ దన్నారంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా హాజరై, లిమున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డిలితో కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు.అక్టోబర్ 2న ప్రారంభమైన ప్లాటినం కప్, గోల్డ్ కప్, సిల్వర్ కప్ క్రికెట్ టోర్నమెంట్లో 16 టీమ్ లు పాల్గొన్నాయని, ఈరోజు ఫైనల్ మ్యాచ్ లు నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు శ్రీధర్ వెల్లడించారు. ప్లాటినం కప్ విజేతలుగా నిలిచిన కేసారం కింగ్స్ టీమ్ చైర్ పర్సన్ చేతుల మీదుగా మొదటి బహుమతి అందుకోగా, చేవెళ్ల ఇబ్రహీంపల్లి టీమ్ రన్నర్స్ గా నిలిచింది. గోల్డ్ కప్ నుండి వికారాబాద్ గోపాల్ 11 టీమ్ విజేతలుగా, రన్నర్ గా అన్ లిమిటెడ్ స్పోర్ట్స్ సంగారెడ్డి టీమ్ నిలిచింది. అలాగే సిల్వర్ కప్ విజేతలుగా మహావీర్ హాస్పిటల్ టీమ్ విజయం సాధించగా, ఎస్ఏపీ క్లబ్ టీమ్ రన్నర్ గా నిలిచింది. ఫైనల్ లో గెలిచిన అన్ని టీమ్ లను చైర్ పర్సన్ మంజుల రమేష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ గ్రంథాలయ చైర్మన్ హాఫీజ్, టోర్నమెంట్ నిర్వాహకులు శ్రీధర్, నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన బిఆర్ఎస్ నేత చల్మెడ





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ నియోజకవర్గం కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దాదే మల్లేశం కూతురి వివాహం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో జరుగగా ఈ వివాహ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు వారి వెంట కోనరావుపేట ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య నాయకులు మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆసరా



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆసరాగా నిలుస్తుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. ఆదివారం తన నివాసంలో సుమారు 120 మంది లబ్ధిదారులకు రూ. 2 కోట్ల సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడంలో తాము బేషజాలకు వెళ్లమని, పేదలకు అండగా నిలుస్తూ నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామని చెప్పారు.

## రైతులు పండించిన వడ్లు వెంటనే కొనాలి



**మాజీ ఎంపీపి గుంట మౌనిక**

నీలగిరి వార్త:

తిరుమల శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయానికి సందర్శిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మా విన్నపం రైతుల విన్నపం వెంటనే రైతులు పండించిన వడ్లను కొనుగోలు చేయాలి ఒక క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని రైతుల పక్షాన కోరిన మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్.కురుమూర్తి స్వామి మీద ఒట్టేసి ఎలక్షన్లో కొత్తకోట చౌరస్తాలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తెలియజేస్తూ ప్రభుత్వ ఏర్పడి సంవత్సరం అవుతున్న ఇచ్చిన హామీలు ఏవి కూడా నెరవేర్చకుండా మళ్ళీ కురుమూర్తి స్వామి దర్శనానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి .నిరసనగా కొత్తకోట మండలం కని మెట్ట గ్రామంలో వడ్ల కలాల దగ్గర రైతుల పక్షాన రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తెలియజేస్తూ నిరసన తెలిపిన మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, మాజీ వైస్ ఎంపీపీలు వాకిటి బాలరాజు ,గుంత మల్లేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ కృష్ణయ్య గౌడ్, గ్రామ అధ్యక్షులు రామచంద్రి యాదవ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దూత మన్నెంకొండ, మండల యూత్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, కొల్లంపల్లి, వాకిటి శ్రీనివాసులు, కృపాకర్ రెడ్డి, బోయ అంజి, బాలస్వామి, జమ్ములన్న, రమేష్ యాదవ్,%జీూ%, భరత్, రైతులు రవీందర్ రెడ్డి రమేష్ యాదవ్ తిరుపతి లింగమ్మ రామేశ్వరమ్మ భ్రమరాంబ లక్ష్మీ కొల్లంపల్లి తదితరులు ఉన్నారు.

## విద్యానికేతన్ స్కూల్ 50 సంవత్సరాల సంబరాలు











కామారెడ్డి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త

విద్యారంగంలో 50 ఏళ్ల సేవలందిస్తున్న సంబరాలు .కామారెడ్డి పట్టణంలోని విద్యానికేతన్ స్కూల్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తికావస్తున్న సందర్భంగా సంబరాలు చేసుకున్న యాజమాన్యం .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.

## డాటా ఎంట్రీలో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ లో డాటా ఎంట్రీలో పనిచేస్తున్న ఉద్యోగులు.. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మరియు కామారెడ్డి జిల్లా ఇన్చార్జి పశ్య పద్మ మరియు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పి బాలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు .ఎల్. దశరథ్ దుబాస్ రాములు ఆధ్వర్యంలో సివిల్ సప్లై కార్పొరేషన్ లో పనిచేస్తున్న డాటా ఎంట్రీ ఉద్యోగులు సమాన పనికి సమాన వేతనం మరియు ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని 90% పైబడిన నిరుపేదలకు రేషన్ బియ్యాన్ని అందించడంలో తొమ్మిది పది గంటలు పనిచేస్తూ ఉన్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరిని పని భారం తగ్గించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు మరియు ఏఐటీయూసీ నాయకులు కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరి సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డాటా ఎంట్రీ ఉద్యోగులు ఎం. శ్రీకాంత్, పి.సాయికుమార్, వై. భవన్ సాయి, వి. రమణారెడ్డి, జె.శ్రీకాంత్, బి. కాంతం రెడ్డి, ఎం. కృష్ణ, బి. ప్రసాద్ తేజ, కె.శివ రాజ్, జి. నిఖిల్ గౌడ్, కే.సతీష్, జె. దయానంద్, ఎస్.ప్రదీప్ కుమార్, డి.రాజేశ్వర్, జి. రజిత. పి.బాలరాజు ఏ విశాల్ తోట సతీష్ ఎన్ నాగేష్ నాయక్ ఎం రమేష్ బి శ్రీనివాస్ సి శ్రీకాంత్ రెడ్డి పి దేవరాజ్ గౌడ్ బాలయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:




కామారెడ్డి జిల్లా కార్యాలయంలో ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ కామారెడ్డి జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు. పశ్య పద్మ కౌన్సిల్ సమావేశానికి హాజరు కావడం జరిగింది. సమావేశానికి జిల్లా కౌన్సిల్ అధ్యక్షతన కామారెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పద్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించి ప్రజలకు ఇచ్చిన హామీలు నిర్వహించలేదని ఇప్పుడు ఏర్పడ్డ ప్రభుత్వము సంవత్సరం గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని లేకుంటే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కామారెడ్డిలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో నిర్వహిస్తామని హామీ అన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా మొదటగా రేషన్ కార్డులు నిరుపేదలకు పంపిణీ చేయాలని ఆమె అన్నారు. రేషన్ కార్డు లేక నిరుపేదలు అదేవిధంగా నిరుపేద రైతులు రైతుబంధు లేక అనేక ఇబ్బందులు పాలు పడుతున్నారని ఆమె అన్నారు. అట్లాగే నూతన పెన్షన్లను వెంటనే ఇవ్వాలని పెంచిన నిత్యవసర ధరలను కేంద్ర ప్రభుత్వము తగ్గించాలని మరోసారి నరేంద్ర మోడీ దేశాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్తున్నారని ఆమె అన్నారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ నిరుపేద కుటుంబాలకు రేషన్ బియ్యం ఒక్కరికి 9, 8 కిలోలు ఇవ్వవలసిన బియ్యం ఉన్న ఆరు కిలోలు మాత్రమే ఇస్తున్నారని దేశంలో 80 నుండి 90% నిరుపేద కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారని అర్ధ ఆకలితో కాలాన్ని గడుపుతున్నారని ఆమె అన్నారు. బ్యాంకింగ్ రైల్వే రవాణా ప్రజలకు సంబంధించిన మార్గాలన్నీ ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్తున్నారని ఆమె అన్నారు. అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని గ్రామ గ్రామాన జెండా ఎగురవేసి ప్రజలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను తెలియజేస్తామని డిసెంబర్ 26వ తారీఖున కమ్యూనిస్టు పార్టీ 100 రోజుల పూర్తి చేసుకుంటుందని జిల్లాలో ప్రతి గ్రామంలో ఎర్రజెండా ర్యాలీలు నిర్వహించాలని ఆమె అన్నారు. అనంతరం నల్లగొండలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని భారీ బహిరంగ సభ లక్షలాది మందితో నిర్వహిస్తామని ఆమె అన్నారు 100 సంవత్సరాలు రాజకీయ పార్టీలు దేశంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న లేకున్నా ఉన్న ఏకైక పార్టీ అది కమ్యూనిస్టు పార్టీ అని ఆమె గర్వంగా మాట్లాడారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్పోటు శక్తులకు ఖనిజ సంపద అప్ప చెప్పడం మానుకోవాలని అదేవిధంగా నిరుపేదలకు అందే విధంగా నిత్యవసర వస్తువులను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి సిపిఐ %శ్రీశ్రీశ్రీ%జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్ జిల్లా జీసహాయ కార్యదర్శులు పి బాలరాజ్ దుబాస్ రాములు జిల్లా నాయకులు దేవయ్య ఈశ్వర్ మల్లేష్ రాజమణి పుష్పలత శ్యామల శంకర్ హనుమాన్లు కృష్ణ సాయిలు జంపయ్య రాజు ఏఐఎస్ఎఫ్ నాయకులు శివప్రసాద్ ఏ ఐ వై ఎఫ్ నాయకులు జంపయ్య ఈ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు.

## కుల గణన సర్వేలో భాగంగా సర్వే ఎన్యుమరేటర్లు సమగ్ర సర్వే నిర్వహణ





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ లో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మరియు కుల గణన సర్వేలో భాగంగా సర్వే ఎన్యుమరేటర్లు ఈరోజు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నివాసంలో సమగ్ర సర్వే నిర్వహించారు. శ్రీ షబ్బీర్ అలీ స్వయంగా తమ కుటుంబ వివరాలను తెలిపారు. ఈ సర్వేను అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గారు మరియు వారి బృందం ఆర్డీవో గారు ఎమ్మార్వో పర్యవేక్షణలో ఎన్యుమరేటర్, మరియు సూపర్వైజర్. సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ కొందరు సమగ్ర సర్వే పైన లేని పోనీ అపోహలు సృష్టిస్తున్నారు.అందరూ స్వచ్ఛందంగా తమ తమ వివరాలను తెలియపరచి ప్రభుత్వ పథకాలను పొందాలన్నారు.



ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ లో రాహుల్ గాంధీ ప్రోత్బలంతో దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కులగనకుల గణన చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. తెలంగాణలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతం చేయడం కోసం పార్టీ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలన్నారు.,ఇందులో భాగంగా ఇళ్ల గుర్తింపు కార్యక్రమం పూర్తయింది.భవిష్యత్తులో అన్ని పథకాలకు ఈసర్వే ఆధారంగానే ఉంటాయి అని తెలిపారు . పేదలకు సరైన లబ్ధి జరగాలంటే విశ్వసనీయ సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే వివరాల ఆధారంగానే ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయనుందనిఅన్నారు.ప్రణాళికబద్ధంగా ఇంటింటి సర్వేను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇంటింటి సర్వే కోసం చేస్తున్న సన్నాహాలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించాలి అన్నారు. ఎన్యుమారేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సరైన వివరాలు తీసుకోవాలని కుటుంబ సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, కుల సర్వేను పక్కాగా నిర్వహించాలని సూచించారు.

150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ సర్వే చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో దాదాపు లక్ష మంది అధికారులు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు .దీని నివేదిక ఆధారంగానే రాబోయే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు.ఇందులో అన్ని కుల సంఘాలు మరియు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు మరియు గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు దీన్ని విజయవంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి పూర్తి చేయాలన్నారు.



నీలగిరి వార్త

నాగిరెడ్డిపేట్ హెడ్ క్వార్టర్లో ఇంటింటా సర్వేలో పాల్గొన్న గ్రామ పంచాయతీ సెక్రెటరీ కార్తీక్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ విలేజ్ ప్రెసిడెంట్ సాయ గౌడ్ మొన్నే వెంకట్ మల్లేశం మ్యాదరి ప్రవీణ్ డాన్ హిమాం మన్నె కిషన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ర సాముతో ఆత్మరక్షణ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా లో హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల మైదానంలో రెండవ విడత కర్ర సాము శిక్షణ శిబిరం ప్రారంభించినట్లు హెల్పింగ్ హార్ట్స్ వ్యవస్థాకులు కె. పున్నంచందర్ తెలిపారు ఈ సందర్భంగా పున్నంచందర్ మాట్లాడుతు మహిళల్లో ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు కర్ర సాము శిక్షణ ఉపయోగపడుతుందని అన్నారు బాలికలు మహిళల్లో ఆత్మరక్షణ తో పాటు ఆత్మవిశ్వాసం మానసిక శారీరక ఆరోగ్యం పెంపొందుతుందని అన్నారు నిజ జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదురించే ధైర్యం కర్ర సాము ద్వారా వస్తుందని తెలిపారు. ఆత్మరక్షణ ఆత్మవిశ్వాసం ఉత్సాహాన్ని మహిళలో నింపడమే లక్ష్యంగా కర్ర సాము శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు మాస్టర్ వడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా శిక్షణ ఇచ్చేందుకు హెల్పింగ్ హార్ట్స్ ముందుకు రావడం అభినందనీయం అన్నారు.

నిరంతర శిక్షణా కార్యక్రమంగా కర్ర సాము మహిళల కోసం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని మహిళలు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు ఆలువాల ఈశ్వర్ మాట్లాడుతు మహిళలపై దాడులు జరిగినప్పుడు కర్ర ఆయుధంగా ఉపయోగించి రక్షణ పొందే అవకాశం కర్ర సాము కల్పిస్తుందని అన్నారు హెల్పింగ్ హార్ట్స్ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల తిరుమల మాట్లాడుతు మహిళలందరూ రుద్రమాదేవి జాన్సీ లక్ష్మీబాయి లాగ ధైర్యాన్ని కల్గి ఉండాలని అన్నారు చరిత్రలోని ధైర్య సాహసాలు ప్రదర్శించిన మహిళల్ని స్ఫూర్తిగా తీసుకొని కర్ర సాము నేర్చుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాస్టర్ వడ్నాల శ్రీనివాస్ హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల తిరుమల కౌసల్య మౌనిక మరియు కర్ర సాము సాధకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ లో జిల్లాకు మెడల్స్



నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ లో నిజామాబాద్ జిల్లా ట్రెజరర్లు అండర్ 14, 17 వయోపరిమితులలో మెడల్స్ సాధించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా హైదరాబాద్లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పరిశీలించిన పోటీలలో అండర్ 14 బాలుర విభాగంలో 35 కేజీల కేటగిరిలో కుంబ్లే బ్రొంజ్ మెడల్, 38 కేజీల కేటగిరిలో నాగచరణ్ సిల్వర్ మెడల్, 41 కేజీల కేటగిరీలో ఆనంద్ బ్రాంజ్ మెడల్ సాధించారు. అదేవిధంగా అండర్ 17 బాలుర విభాగంలో 51 కేజీల కేటగిరిలో కళ్యాణ్ బ్రాంజ్ మెడల్, 55 కేజీల కేటగిరీలో మహిపాల్ సిల్వర్ మెడల్, డి. శివ బ్రాంజ్ మెడల్, 60 కేజీల విభాగంలో పార్థు సిల్వర్ మెడల్, 71 కేజీల విభాగంలో మహమ్మద్ ముజాహిద్ సిల్వర్ మెడల్, 110 కేజీల కేటగిరీలో ఎస్కే మన్నాన్ బ్రాంజ్ మెడల్ సాధించారు. రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించి మెడల్స్ సాధించిన జిల్లా బృందానికి మంచిప్ప జిల్లా పరిషత్ హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు దేవేందర్ కోచ్ కం మేనేజర్ వ్యవహరించారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన బిజెపి నాయకులు



నీలగిరి వార్త

నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ ను భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, పార్టీ కార్పొరేటర్లతో కలిసి మర్యాద పూర్వకంగా భేటీ అయి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగర అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లంతా సహకరిస్తామన్నారు. డివిజన్లలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్లలో వీధి దీపాలు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, గత కమిషనర్ ప్రతీ డివిజన్ కి తాత్కాలికంగా 25 చొప్పున వీధి దీపాలు అందజేస్తామని తెలిపారని, కావున అది అమలయ్యేలా చొరవ చూపాలన్నారు. అంతేకాకుండా డివిజన్ కు 25 లక్షల చొప్పున ఫండ్ కేటాయించాలని, కౌన్సిల్ సమావేశాన్ని త్వరగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి వెంట డిప్యూటీ ఫ్లోర్ లీడర్ న్యాలం రాజు, కార్పొరేటర్ పంచ రెడ్డి ప్రవళిక, భాజపా నాయకులు ఇప్పకాయల కిషోర్, పంచ రెడ్డి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.